RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG

మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 బుధవారం 06 నవంబర్ 2024

Digital Edition

## క్షమాపణ చెప్పు లేకపోతే

# ఐదు కోట్లు ఇవ్వు

మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్ర మాజీమంత్రి బాబా సిద్దిఖీ హత్య తర్వాత బాలీవుడ్ యాక్టర్ సల్మాన్భన్ను వరుసగా హత్య బెదిరింపులు వస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో మరోసారి ముంబై పోలీసు ట్రాఫిక్ కంట్రోల్రూమ్కు చెందిన వాట్సప్ నంబరుకు సోమవారం అర్ధరాత్రి తర్వాత ఈ బెదిరింపులతో కూడిన ఓ మెసేజ్ వచ్చింది. అందులో సల్మాన్కు దుండగులు రెండు ఆప్షన్స్ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆ సందేశంలో తాను లారెన్స్ బిష్ణోయ్ సోదరుడిని.. సల్మానాఖాన్ ప్రాణాలతో ఉండాలంటే అతడు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. లేకపోతే రూ.5 కోట్లు ఇవ్వాలన్నారు. అలా జరగకపోతే మేం అతడిని చంపేస్తామని వార్నింగ్ మెసేజ్లో ఉందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఈ సందేశంపై విచారణ కొనసాగిస్తున్నారు.కాగా, గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి నటుడు సల్మాన్ ఖాన్ కు బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్మెంట్ దగ్గర ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపారు






## హామీల అమలు

# ఎప్పుడో రాహుల్ చెప్పాలి

మన సాక్షి గొంతుక డెస్క్ రాహుల్ గాంధీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై తీసుకున్న చర్యల గురించిహైదరాబాద్ పర్యటనలో మాట్లాడాలని కేంద్ర మంత్రి, బీజేపీరాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపైతెలంగాణ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలోఇచ్చిన 6 గ్యారెంటీలు, 400 హామీలపై రాహుల్ గాంధీఅప్డేట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం తనట్విట్టర్ వేదికగా ఆయన స్పందిస్తూ, కాంగ్రెస్ హామీలనువిస్మరించినట్లు ఆరోపించారు.రైతు భరోసా, నిరుద్యోగ భృతి, కౌలు రైతులకు ?15,000, రోజువారీ కూలీలకు రూ.12,000, పెళ్లైన వధువులకు కల్యాణ లక్ష్మి కింద బంగారం వంటి అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తర్వాత అవి అమలు కాకుండా పోయాయని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు., రైతుల రుణమాఫీ విషయంలో, కాంగ్రెస్ రుణమాఫీ చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికీ ?15,376 కోట్ల పంట రుణాల మధ్య 16 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ జరగలేదని ఆయన గుర్తుచేశారు. ఈ హామీల అమలు ఎలా జరిగిందో రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కావాల్సినప్పుడు, కనీసం సోనియా గాంధీ పుట్టినరోజు (డిసెంబర్ 9) నుండి ఈ హామీలు అమలు చేయడానికి ఎప్పుడో మొదలు పెట్టాలా అని ఆయన ప్రశ్నించారు.

## అధికార భ్రమలో

# వైసిపి నాయకులు



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రజల ఆస్తులు లాక్కొని.. తమ సొంత ఆస్తిలా భావించి జగన్ కుటుంబ సభ్యులు కొట్లాడుకుంటున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విమర్శించారు. వైకాపా నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని భావిస్తున్నారని, ఎవరైనా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరం, చెన్నాయపాలెంలోని సరస్వతి పవర్ భూములను పవన్ పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మెల్యే యరపతినేని, కలెక్టర్, అటవీ, రెవెన్యూ అధికారులు ఉన్నారు. భూములకు సంబంధించిన వివరాలను అధికారులు పవన్కు వివరించారు. భూములను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. " సరస్వతీ పవర్ ప్లాంట్ కోసం గత ముఖ్యమంత్రి, వైకాపా అధినేత సొంతంగా భూములు తీసుకున్నారు. 2009లో వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు 30 ఏళ్ల లీజుకు తీసుకోగా.. జగన్ సీఎం అయిన తర్వాత లీజును మరో 50 ఏళ్ల పొడిగించుకున్నారు. కానీ, ఆ రోజు నుంచి ఇవాళి వరకు ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు"గతంలో నాటు బాంబులు వేసి భయపెట్టారు. ఇష్టం లేకున్నా భూములు అమ్మాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు. కోడెల శివప్రసాద్ని వేధించి చంపేశారు. ఫర్నీచర్ పై శివప్రసాద్గావును వేధించిన వ్యక్తి.. ప్లాంట్ పేరుతో భూములు లాక్కొన్నారు. ఉద్యోగాలు ఇస్తాం.. భూములు అమ్మేయండని బలవంతంగా తీసుకున్నారు. మరోచోట 350 ఎకరాలను తీసుకున్నారు. ముడి సరకు కోసం 1100 ఎకరాలు తీసుకున్నారు. ఇక్కడి ప్రజల భూమిని తీసుకొని.. వారినే ఇబ్బందులకు గురి చేశారు"

## హెూం మంత్రి

## కాకపోతే

# సీఎం అవ్వు



మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు, ఏపీలో పోలీస్ వ్యవస్థ తీరును అద్దం పట్టేలా ఉన్నాయన్నారు. పోలీసు వ్యవస్థ, హెూం శాఖపై డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు చేశారని.. ఈరోజు స్వయంగా డిప్యూటీ సీఎం హెూంశాఖ విఫలమైందని చెప్పారన్నారు. బయటికి వెళ్తే మమ్మల్ని ప్రజలు తిడుతున్నారని, డీజీపీకి డిప్యూటీ సీఎం చెప్పుకుంటున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ సరిగా లేదని డిప్యూటీ సీఎం చెబుతున్నారని.. ఈ విషయం మేము రెండు నెలల క్రితమే చెప్పామన్నారు.రాష్ట్రంలో చిన్న పిల్లలను హత్య చేస్తున్నారు.. మహిళలపై అత్యాచారాలు, దారుణాలు పెరిగిపోయాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 33,000 మంది మహిళలు ఆచూకీ లేరని గతంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారని.. మీరు అధికారంలోకి వచ్చాక ఒక్క మహిళనైనా తీసుకొచ్చారా అంటూ అంబటి రాంబాబు ప్రశ్నించారు. నేరాలు చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని.. పవన్ కల్యాణ్ చెప్పినట్లు మడత పెట్టి కొట్టకూడదన్నారు. పోలీసులు నిర్లిప్తంగా ఉన్నారు, అసమర్థంగా ఉన్నారని ఐదు మాసాల పరిపాలన తర్వాత కూడా మీరు చెప్తున్నారంటే, మీకు పరిపాలన చేతగానట్లే అర్థమవుతుందన్నారు. పవన్ కల్యాణ్ హెూంమంత్రి ఐతే ఏంఅర్థమవుతుందన్నారు. పవన్ కల్యాణ్ హెూంమంత్రి ఐతే ఏం జరుగుతుందని ప్రశ్నించారు. యోగి ఆదిత్యనాథ్ ఏం చేశాడో అది చేస్తాడంట%ూూ% పవన్ నువ్వు ఎవరిని బ్లాక్ మెయిల్ చేస్తున్నావ్ అంటూ ఆయన వ్యాఖ్యానించారు. నువ్వు హెూం మంత్రి కాకపోతే సీఎం అవ్వు- ప్రజలు అనుకుంటే ఏకచిత్రాధిపత్యం సాగించిన ఇందిరా గాంధీకి ఓటమి తప్పలేదు... ప్రజలు తలుచుకుంటే మీ కూటమి ని కూకటివేళ్లతో పెకలించడం ఖాయమన్నారు. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ ఊగిపోతూ మాట్లాడితే ఏం జరుగుతుందంటూ ఎద్దేవా చేశారు.ప్రస్తుత హెూం మంత్రి మైక్ ముందే హెూం మంత్రి అంటూ విమర్శించారు. పోలీస్ అధికారులను ట్రాన్స్ఫర్ చేసే అధికారం కూడా ఆమెకు లేదన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. తెనాలిలో మీ కూటమి నాయకుడు ఒక దళిత మహిళపై అరాచకం చేసి, హత్య చేస్తే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ప్రాయశ్చిత్త దీక్షలు చేస్తే లా అండ్ ఆర్డర్ మెయింటన్ అవుతుందా అంటూ వ్యాఖ్యానించారు.

# సిద్ధార్థ కళాశాలలో పారామెడికల్ కోర్సుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జిల్లాలో గల తెలంగాణ గవర్నమెంట్,తెలంగాణ పారామెడికల్ బోర్డు చే గుర్తింపు పొంది పది సంవత్సరాల అనుభవం ఉన్న సిద్ధార్థ పారామెడికల్ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు తీసుకొనుటకు పారామెడికల్ బోర్డు నోటిఫికేషన్ రిలీజ్ చేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు.ఈ కళాశాలలో మొత్తం ఆరు కోర్సులు అందుబాటులో ఉన్నాయని,డిఎంఎల్ టి 15,డిఎంఎస్.టి 15,డిఏఎన్ఎస్ 15,డిఎంఐటి 15డిఓఏ 15డిఎంపిహెచ్ఏ (పు) 20 సీట్లు అందుబాటులో ఉన్నాయని,ఇంటర్మీడియట్ లో బైపిసి పాసైన వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే ఏదైనా ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు కూడా అర్హులుగా అడ్మిషన్ తీసుకోవడానికి పారామెడికల్ బోర్డు అవకాశం కల్పించిందని,ఈ కోర్సులలో అడ్మిషన్లు తీసుకోవడానికి ఈ నెల 11 చివరి తేదీగా పారామెడికల్ బోర్డు ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు.కావున జనగామ జిల్లా మరియు పరిసర ప్రాంతాలలోని పారామెడికల్ విద్యనభ్యసించుటకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు తమ తమ అప్లికేషన్స్ ను సిద్ధార్థ పారామెడికల్ కాలేజ్ లో అప్లికేషన్లు అందజేయాలని మరిన్ని వివరాల కోసం జగన్ ఫోన్ నెంబర్ 90101 03582 లో సంప్రదించాలని కోరారు.

# నిర్మల్ జిల్లా టీ.పిటీ.ఎఫ్ అధ్యక్షులు ఏ.విజయ్ కుమార్ సస్పెన్స్ ఎత్తివేయాలి కోలుగూరి కిషన్ రావు



మన సాక్షి గొంతుక కథలాపూర్ నవంబర్ 05: కథలాపూర్ మండల కేంద్రంలో టి.పి.టీఎఫ్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొలుగూరి కిషన్ రావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా టీపి టీఎఫ్ అధ్యక్షులు ఏ.విజయ్ కుమార్ సస్పెన్షన్ ఎత్తేయాలని డిమాండ్ చేశారు.నిర్మల్ జిల్లా దిలా వర్పూర్ గ్రామ పరిసరాలలో నిర్మించిన ఇథనల్ ఫ్యాక్టరీ వలన కాలుష్యంతో అక్కడి ప్రజలు అక్కడి ప్రాంతం గాలి నేల నీరు కలుషితం అవుతాయని ఉద్య మిస్తున్నారనీ వారి ఉద్యమ%శీ%లో న్యాయం ఉంది అని టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దతు తెలిపారు.అతడు ప్రజలను రెచ్చగొడుతున్నాడని నిర్మల్ బాగులవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.విజయ్ కుమార్ ను సస్పెన్స్ చేయడం అక్రమమని అతని సస్పెన్స్ ఎత్తివేయాలని రాష్ట్ర కౌన్సిలర్ కోలుగిరి కిషన్ రావు డిమాండ్ చేశారు ఈ సమావేశంలోటీ పిటీఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి పి.శివరంజని, కథలాపూర్ మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు ఈ నాగరాజు,రాజశేఖర్,జిల్లా కౌన్సిలర్ ఏ.రాజేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను నివారించాలని కలెక్టర్ కు వినతి



**మనసాక్షిగొంతుకప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లాలో బెల్ట్ బ్రాండ్ షాపుల ద్వారా ఏరులై పారుతున్న మద్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని ప్రజలు ప్రశాంతమైన జీవనం కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని,అలాగే నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న వైన్స్ షాపుల అనుమతులు రద్దు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,సుంచు విజయేందర్,డివైఎఫ్ఐ నాయకులు కనుక చారి ఎస్ఎఫ్ఐ నాయకులు యాకన్న తదితరులు పాల్గొన్నా

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..

మాన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి



కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,నర్సాపూర్ మండలం ఎర్రకుంట తాండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ సందర్శించి కొనుగోళ్ల తీరును రిజిస్టర్ ల ద్వారా పరిశీలించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టి తరలించాలన్నారు.దొడ్డు రకం, సన్నరకం ధాన్యం న్ని పరిశీలించారు.తేమ శాతం వస్తేనే కొనుగోలు చేస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.సన్న రకం దొడ్డు రకం విక్రయాలను వేరువేరుగా చేపట్టాలని నిర్వాహకులకు చెప్పారు.సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూ.లు.బోనస్ ఇస్తున్నట్లు రైతులకు కలెక్టర్ తెలియజేసారు.ట్యాబ్ ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరిశీలించారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను కోరారు.కలెక్టరు వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెండవ ఏఎన్ఎం ల రాష్ట్ర మహాసభ విజయవంతం చేయండి పానుగంటి పర్వతాలు

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**

నవంబర్ 17న షంషాబాద్ లో జరగనున్న రెండవ ఏఎన్ఎంల తెలంగాణ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్లు శంషాబాద్ లోని ఎలైట్ హొటల్ ఆవరణలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ, సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం అనేక రకాల పనులు చేయిస్తూ, వారి సేవలను గుర్తించకుండా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమని విమర్శించారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ, రాత పరీక్షలు లేకుండా వారు చేసిన పనిని గుర్తించి, దేశారతంగా వారికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత





15 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం గౌరవించకపోవడం విచారకరమని అన్నారు.మహాసభలో సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు పర్వతాలు తెలిపారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, కే చందు యాదవ్, వనంపల్లి జైపాల్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, ఎస్ మల్లేష్, ఏఎన్ఎం సంఘం నాయకురాలు అరుణ, పద్మ, సువర్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ చైతన్యం చేయడమే లక్ష్యం

## ప్రశాంత్ ముదిరాజ్ నియామకం

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోషాద్ నగర్ నియోజకవర్గంలో బీసీ సేన సమావేశం




నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ గారు ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా, సగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి ఉండడం పాలకులు సిగ్గుపడతారని అన్నారు. బీసీలు చైతన్యం కావాలని, బీసీలు ఐక్యంగా కమిటీలుగా ఏర్పడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ముకొండ నరేష్, ప్రధాన కార్యదర్శిగా నరసింహచారి నియమితులయ్యారు.కార్యక్రమంలో బీసీ సేన నాయకులు మల్లేష్, శ్రీశైలం, కృష్ణ, యాదగిరి, మదన్ మోహన్, నందు, సాయి కుమార్, రమేష్ యాదవ్, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

**మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 5:** అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న-2024 అవార్డును అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్నవారికి రక్తాన్ని రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయస్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు. అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని, అదేవిధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతోమంది ప్రఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి కుమారస్వామి, కోశాధికారి అందే రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పద్మశాలి నాయకులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, చెన్న విశ్వనాథం,యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, వయో వృధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎక్కల దేవి గంగాధర్, పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్

# రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోరంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని మండల కార్యదర్శి టి. ఆనంద్ ఆధ్వర్యంలో దుర్గా కన్వెన్షన్ దగ్గర నిర్వహించారుఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 'సమాన పనికి సమాన వేతనం" పద్ధతి పాటించాలనే ఆదేశాలను తక్షణం అమలు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా అమలు చేయడం మరియు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే, కార్మికులకు క్యాజువల్ లీవ్‌లు మరియు జాతీయ పండుగల సెలవులు కల్పించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులను చిన్నచూపు చూడకుండా వారికి సముచిత గౌరవం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి, మైలార్ దేవ్ పల్లి డివిజన్ మున్సిపల్ సంఘం కమిటీని 21 మంది సభ్యులతో ప్రతిపాదించారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు:అధ్యక్షుడు: వై. సాయిలుఉపాధ్యక్షులు: శేఖర్, పెంటయ్య, సంతోష, చంద్రయ్యప్రధాన కార్యదర్శి: ఏ. రాజుసహాయ కార్యదర్శులు: రంజిత్, ఉషారాణి, మహేష్కౌన్సిల్ సభ్యులు: శ్యామలమ్మ, రాజు, శంకరమ్మ, మోహన్, ఐలేష్, యాదమ్మ, దేవేందర్, రాములమ్మ, నరేందర్, స్వరూప, రమేష్, కే. లక్ష్మిఈ కమిటీతో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నా







# కొనుగోలు కేంద్రాల్లో దళారులు వడ్లు కొనుగోళ్ల.

## మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం

ధాన్యం కొనుగోలు కాక, రైతులు ఇబ్బంది పడుతున్నారని రైతులపై రేవంత్ రెడ్డి సర్కార్ కపట ప్రేమ చూపెడుతుందని బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈర్రి రమణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేటమండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బోడిగం చంద్రరెడ్డి తో కలిసి ప్రెస్ మీట్,నీర్వహించారు. ఇప్పటికి సుమారు 60 శాతం దాన్యం ప్రవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్ళింది అని,నిన్ననే ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం 15 రోజుల ముందు పెట్టి అధికారులని హెచ్చరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని, దీనిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికీ పంట పెట్టుబడి రైతు భరోసా ఇవ్వకపోగా కష్టపడి పండించిన పంటను వెయ్యి రూపాయల నష్టానికి దళారులకు అమ్ముతున్న పరిస్థితి ఏర్పడిందని చెప్పారు,రైతు రుణమాఫీ ఏ బ్యాంకుకు వెళ్లి చేసిన కూడా 30





40మాత్రమేఅయిందని,ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని ఎంతోకొంతరైతులనుఆదుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వ కాలం లో అన్ని రకాల ప్రజలు ఇబ్బందులు పడి రోడ్లమీదకి వస్తున్నారాని,బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులను నేను హెచ్చరిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి ఫోటోలకు ఫోజులు ఇచ్చి వచ్చారు కానీ ఇంతవరకు ఎంత ధాన్యం కొనుగోలు అయింది, రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకోలేకపోతున్నారు ఇది సిగ్గు చేటు అని అన్నారు.రాబోయే కాలంలో మీరు ఇలానే పనిచేస్తే ప్రజల నుండి మీకు గుణపాఠం తప్పదని అన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి , సిద్ధిరాం రెడ్డి, బాల్ రెడ్డి, షబ్బీర్ ,నరేందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రిక అందజేత

**మన సాక్షి గొంతుక/బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,చిన్న రామ చర్ల మాజీ ఎంపిటిసి గుర్రాల లలిత నర్సిరెడ్డి కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి పెళ్లి ఎనిమిదో తారీకు బీబీనగర్లో జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసానికి వెళ్లి పత్రిక కార్డును వారికి అందించి ఆహ్వానించారు. తనయుడు అనిల్ కుమార్ రెడ్డి పెండ్లికి రావాలని కోరారు. ఈ సందర్భంగా వారు వస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ఎంపిటిసిలపోరం మాజీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, కృష్ణంరాజు ,కర్నాల వేణు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పోరాటానికి సిపిఎం పార్టీ సిద్ధం...

## మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

## సీపీఎం బచ్చన్నపేట మండల మహాసభలో జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువకులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజున సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల 7వ మహాసభ పోచన్నపేట గ్రామంలో జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ పథకాన్ని జిల్లా కార్యదర్శి ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సభకు మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటవ్వ, రావుల రవీందర్ రెడ్డి మిన్నలాపురం ఎల్లయ్య లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం దక్కన్ పీఠభూమికి అతి దగ్గరగా ఎత్తైన ప్రాంతంగా ఉన్నదని ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల పంటలు నష్టపోతున్నారని బచ్చన్నపేట ప్రాంతంలో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి చెరువులు కుంటలు నింపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బచ్చన్నపేట ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను జ్యూస్ మిల్లులు కాటన్ మిల్లులు వరి పంటకు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వలన పై చదువుల కోసం జనగామ ఆలేరు లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే వెళ్లలేక కూలి పనులలో వెళ్లాల్సి వస్తుందన్నారు. కాబట్టి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వారు కోరారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దవాఖాన ను కాగితాలలో మాత్రమే పదోన్నతిగా రాసుకున్నారు తప్ప సౌకర్యాలు లేక రాత్రి సమయాలలో డాక్టర్లు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతూ వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. కావున మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావకానలో అన్ని రకాల సౌకర్యాలు వైద్య పరీక్షలు ఆపరేషన్లు రాత్రి సమయాలలో డాక్టర్లను అందుబాటులో ఉంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండలంలోని చిన్న రాంచర్ల గ్రామ రెవెన్యూ శివారులో గల 174 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండలంలో ఉన్న అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు ఇళ్ల స్థలాలు ఎస్సీ బీసీ కార్పొరేషన్ మళ్లీ రుణాల సాధన కోసం రాబోవు కాలంలో బచ్చన్న పేట మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సీపీఎం పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ మండల ఇంచార్జ్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కారదర్శి బెల్లంకొండ వెంకటేష్ మండల కమిటీ సభ్యులు బైరగొని బలరాంలు బండకింది బల్ నారాయణ, పర్వతం నర్సింహులు, అన్నెబోయిన రాజు,తాడెం రాములు,ఎడబోయిన రవీందర్ రెడ్డి,ఇంజ ఎల్లయ్య,సిద్ధులు,మల్లయ్య,జనార్ధన్, నర్సిహ్మా స్వామి,కావ్య, మురళి,మని,రాజవ్వ,లక్ష్మీ కల్పన,ఈదమ్మ,రాణి,తదితరులు పాల్గొన్నారు.






# టీటీడీ ట్రస్ట్ సభ్యులు మహేందర్ రెడ్డికి ఆత్మీయసన్మానం

**కోరుట్ల ప్రతినిధి నవంబర్ 05**

ప్రముఖ పారిశ్రామికవేత్త జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రముఖ పుణ్య క్షేత్రము అయిన తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ సభ్యులుగా నియమితులైన శుభ సందర్భంలో మంగళ వారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గం జనసేనా పార్టీ ఇంఛార్జి గంగం అజయ్ హైదరాబాద్ లోని వారి స్వగృహంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది



# బి.ఎస్.పి పార్టీ అధ్యక్షుడిగా గంధ మల్ల భాస్కర్

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బహుజన్ సమాజ్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ జేరిపోతుల మల్లేశం ఆధ్వర్యంలో మండల






కేంద్రంలోని బి.ఎస్.పి పార్టీ జనగామ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా గంధ మల్ల భాస్కర్, ఉపాధ్యక్షుడు మల్యాల రమేష్ , ప్రధాన కార్యదర్శిగా అనంద్ , కార్యదర్శులుగా గంధ మల్ల చందు,నవీన్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించారు .నవంబర్ 15న జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు ప్రతి అసెంబ్లీకి 40మందిని తీసుకురావలి అనిఅసెంబ్లీలోని సెక్టార్,మండల నూతన కమిటీల నిర్మాణం పూర్తి చెయ్యాలని.పార్టీ సభ్యత్వం అందరూ తీసుకునే విధంగా చూడాలి అని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్ర నాయకుడు నిర్మల రత్నం,జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చిలుముల అర్జున్, జనగామ జిల్లా ఇంచార్జ్ బసవగల సిద్దయ్య,అన్ని మండలాల బీఎస్పీ నాయకులు మొత్తం 20 మంది వరకు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం పై దాడిని ఖండించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరోశంషాబాద్మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో హనుమాన్ దేవాలయంపై జరిగిన దాడిని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులబుక్కవేణుగోపాల్,తీవ్రంగా ఖండించారు.తెలంగాణరాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న వరుస దాడులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ విధమైన సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు.



నిందితులను వెంటనే పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హనుమాన్ దేవాలయాన్ని హిందూ సంఘాలతో కలిసి సందర్శించిన బుక్క




వేణుగోపాల్,అక్కడ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ సమాజం పట్ల ఈ విధమైన దాడులు ఆపే విధంగా ప్రభుత్వం తక్షణం చర్యలుతీసుకోవాలని కోరారు.

# మానవత దృక్పథంతో ఆర్థిక సహాయలు....

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లిగ్రామానికి చెందిన మోత్కూరి పర్షయ్య తన అల్లుడు చనిపోయి ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కొంటున్న అని తెలిసి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు అనంతరం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గత మూడు రోజులక్రితం అనారోగ్యం కారణంగా సర్జరీ అయిన మండల ఎస్టి సెల్ సభ్యుడు మానుపాతి రమేష్ ను పరామర్శించి5000 ఆర్థిక సహాయం






అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలోదొమ్మత శ్రీను, మూల రాజిరెడ్డి,పయ్యావుల రాజు,గోలకొండ నాగరాజు, కాంసని బుచ్చిరెడ్డి,మొత్కూరి మల్లయ్య,సానికరాజు,గొలకొండరాజయ,పద్మ మంజుల,పిల్లి సువర్ణ,డొమ్మత చందు,పత్తి ప్రభాకర్,పయ్యావుల శ్రీను,మేడిచెలమే సత్తయ్య,దొమ్మాట సిద్దులు, కుడుదుల విజయ్,డొమ్మాట నర్సయ్య,మోతుకూరి యాదగిరి,కంసాని మధుసూదన్ రెడ్డి కూడుదుల సిద్దయ్య కడప కిష్టయ్య,మేకల రమేష్,కుడిదుల ఎల్లయ్య,దొమ్మట శ్రీను మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం, న్యూస్ : నా తెలంగాణ కోటి రతనాల వీణా అంటూ, తెలంగాణ తెలుగు గొంతునూ తన సాహిత్యం ద్వారా వినిపించిన,ఆ మహాకవి రచయిత దాశరథి కృష్ణమాచార్యుల కి





ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డిఓకి వినతి పత్రం:

## హాస్టల్లో మెనూ పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ అధ్యక్షుడు నరేష్ రాథోడ్ సహా ఇతరులు పాల్గొన్నారు.

సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థుల హాస్టళ్లలో ఉన్న సమస్యలపై ఆర్డిఓ గారికి ఏఐఎస్ఎఫ్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, కొంతమంది వార్డెన్లు నిబంధన ప్రకారం స్థానికంగా ఉండకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. జిల్లా స్థాయి అధికారులు కనీస పర్యవేక్షణ లేకుండా వార్డెన్లకు సహకరిస్తున్నారని, నాణ్యత లేని కూరగాయలు మరియు వంట సామాగ్రి వల్ల విద్యార్థులు సరిగా భోజనం పొందలేకపోతున్నారని పేర్కొన్నారు.ఇంకా, గిరిజన గర్ల్స్ హాస్టల్, బీసీ గర్ల్స్ హాస్టల్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో 150 మందికి పైగా విద్యార్థులు ఉన్నా సరైన టాయిలెట్ సుపాయాలు లేవని తెలిపారు. ఈ హాస్టళ్లకు ప్రభుత్వ భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని, ప్రైవేట్ బిల్డింగ్లను వదిలి ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు.చలికాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు తక్షణమే దుప్పట్లు అందించాలని, హాస్టళ్లలో ఉన్న మరుగు దొడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోరారు.ఈ కార్యక్రమంలో

## కుటుంబ సమగ్ర సర్వే కొరకు అందుబాటులో ఉంచుకోవలసిన వాటి గురించి వివరణ

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం


నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,కుల సర్వే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కోసం తేదీ.06.11.2024 నుండి మన మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఎన్యుమరేటర్స్ వచ్చి ముందుగా ఒక ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి అని గుర్తించి డోర్ టు డోర్ స్టిక్కర్ అతికించి వెళ్తారు. అనంతరం తేదీ.09.11.2024 నుండి మీ ఇంటికి సమగ్ర కుటుంబ సర్వే కోసం వస్తారు వచ్చినప్పుడు మీరు అందుబాటులో ఉంచుకోవలసినవి ఏమిటి అనగా మీ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్స్, రేషన్ కార్డ్ భూమి ధరణి పాసుబుక్ ఇవన్నీ అందుబాటులో ఉంచుకొని మా యొక్క ఎన్యుమరేటర్స్ కు సహకరించవలసిందిగా కోరుతున్నాను

కమిషనర్ పురపాలక సంఘం హాలియా



# అసలైన అర్హులను గుర్తించడానికే సమగ్ర కుటుంబ సర్వే

....సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి
....కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 05:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అసలైన అర్హులకు అందించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపడుతోందని,ప్రజలు ఈ సర్వేకు సంపూర్ణంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కోరారు.రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన ఇంటింటి సమగ్ర సర్వేకు సర్వం సిద్ధమైందన్నారు.ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న సామాజిక,విద్య,ఆర్థిక,ఉపాధి,రాజకీయ,కుల సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 80 వేల మంది సేవలను వినియోగించుకోవాలని సర్కారు నిర్ణయించిందని తెలిపారు.ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు కుల గణన సమగ్ర సర్వే నిర్వహించ నున్నారనీ అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో సమగ్ర సర్వే నిర్వహించక పోవడంతో అసలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి అసలైన అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే అధికారులు,ఉద్యోగులు, సిబ్బందికి సంపూర్ణంగా సహకరించి అడిగిన ప్రతి వివరాలను అందించాలని కోరారు.అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం పేరిట అర్హులకు కాకుండా కేవలం పార్టీ నాయకులు,కార్యకర్తలకు మాత్రమే ఇళ్లను అందించారని విమర్శించారు.తమ ప్రజా ప్రభుత్వం అర్హులు అయిన ప్రజలను గుర్తించి పేదలకు మాత్రమే ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని కోరుట్ల నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.




# టిపిటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

**మాన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పాపన్నపేట మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎల్లాపూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల జరిగింది.ఈసమావేశానికి బాలరాజు అధ్యక్షత వహరించారు.ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర కార్యదర్శి రామ్ కిషన్ హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,పిఆర్ సి ని ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల అధికారులుగా నజిరుద్దీన్,గోపాల్ పరిశీలకులుగా,హీరాలాల్ రాష్ట్ర కౌన్సిలర్ గా వ్యవహరించారు.కాగా కొత్త శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.పాపన్నపేట మండల అధ్యక్షుడిగా ఇ.బాలరాజు,ప్రధాన కార్యదర్శిగా ఎం.రమేష్,ఉపాధ్యక్షులు గా 1)గన్ను 2)ఎల్ కిషన్ 3)అనిల్ కుమార్ 4)లక్ష్మి 5)షహీన్ బేగం కార్యదర్శులుగా 1)జయవర్ధన్ 2)నవీన్ కుమార్ 3)కవిత 4)ముజీబ్ 5) విశ్వనాథ్ ఎన్నిక అయ్యారు.జిల్లా కౌన్సిలర్ లు 1)విక్రమ్ గౌడ్ 2)సుబ్బారావు 3)వెంకటేశం 4)మంజుల 5)బాబు 6)శ్రీనివాస్ 7)లోక్య నాయక్ లు ఉన్నారు.



**టీటీడీ ట్రస్ట్ సభ్యులు మహేందర్ రెడ్డికి ఆత్మీయ సన్మానం**

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 05

ప్రముఖ పారిశ్రామికవేత్త జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రముఖ పుణ్య క్షేత్రము అయిన తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ సభ్యులుగా నియమితులైన శుభ సందర్భంలో మంగళ వారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గం జనసేనా పార్టీ ఇంఛార్జి గంగం అజయ్ హైదరాబాద్ లోని వారి స్వగృహంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది .

## నాలుగు వేర్వేరు గ్రామాల లో మృతి చెందిన వ్యక్తుల కుటుంబములలో

# ఆత్మబంధు కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం



:నేనున్నానంటూ భరోసా నిస్తూఅండగా వుంటా అన్ని విధాలా ఆదుకుంటా అంటూ. అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు (భోజనాలు) పంపిస్తున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ,నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని పలు మండలాల పరిధిలో గ గ్రామాల్లో నివసించే1.ఎ.మాణిక్యా చారి, అనుముల మండలం, హాలియ మున్సిపాలిటీ .2.జమ్ముల లక్ష్మయ్య తిరుమలగిరి సాగర్ మండలం, కొంపల్లి గ్రామం3.ధనావత్ సేవ నాయక్ ,త్రిపురారం మండలం,లచ్చా తండా గ్రామం4.పజ్జూరి రాములమ్మ ,త్రిపురారం మండలం, లక్ష్మీపురం గ్రామంపైన పేర్కొన్న వారు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియగానే వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధుకార్యక్రమంలో భాగంగా సోమవారం ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతోసమానమైనది.దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమేభగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ కార్యకర్తలు సహకరించాలి:

## శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు కాంగ్రెస్ కార్యకర్తలు పూర్తిస్థాయిలో సహకరించాలని శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ సంజయ్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సర్వే ఆధారంగా అర్హులైన వారికి రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సర్వేలో పాల్గొనే అధికారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సాయం చేయాలని సూచించారు.కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ వంటి హామీలను కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో సమగ్ర కులగణన చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేస్తామన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి మంగళవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో పలు వార్డులను పరిశీలించి పేషెట్స్ తో మాట్లాడటం జరిగింది.ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో పలు వార్డులను పరిశీలించి పేషెట్స్ తో ఆసుపత్రి పనితీరుపై రోజువారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించగా డాక్టర్స్, సిబ్బంది అందరూ విధులలో ఉన్నారని డాక్టర్స్ బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా వారి విధివిధానాలను పరిశీలించడం జరుగుతుందని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్సీ ఆస్పత్రి ఆవరణలో ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పిహెచ్సి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

# సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం

మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 5మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం అని రిటైర్డ్ జిల్లా విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి 100 రోజులపాటు 1000 కిలోమీటర్లు బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహమ్మదాబాద్ మండలంలో పాదయాత్ర నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రకృతి పర్యావరణం, జీవవైవిధ్యాన్ని కాపాడాలని, స్వదేశీ వైద్య విధానాన్ని ప్రోత్సహించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో. మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్, అనంతయ్య గుప్తా, వేణు గౌడ్, గోపాల్, మన్సూర్, మక్బూల్, ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి సెంటర్లను ప్రారంభించిన

# నిర్మనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్




మన సాక్షి గొంతుక న్యూస్ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమానూరు మండలం ఊట్కూరు మారెపాక గ్రామాలలో నిడమానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం వైయస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఐకెపి సెంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మాజీ జడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, నీడమనూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పాల్వాయి శేఖర్ రెడ్డి,యాకూబ్ అలి,పరశురాం గౌడ్, నర్సింగ్ కృష్ణయ్య గౌడ్,ఊట్కూరి మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ కుమార్ గౌడ్,మారపాక మాజీ సర్పంచ్ చంద్రయ్య, మారపాక మాజీ చంద్రశేఖర్,వెంకటాపురం మాజీ సర్పంచ్ మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికే పదవులు, బిజెపి సభ్యత్వం వేగవంతం చేయాలి:

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోషాద్ నగర్ పట్టణంలోని సోలిపూర్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, స్థానిక బిజెపి నాయకులు కొమురయ్య, లక్ష్మణ చారితో కలిసి సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను వివరించారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, బిజెపి పార్టీ లో కష్టపడి పని చేసిన వారికి మాత్రమే పదవులు లభిస్తాయని, అందుకే ప్రతి పోలింగ్ బూత్ లో కనీసం రెండు వందల సభ్యత్వాలు నమోదు చేసి, వీరందరినీ క్రియాశీల సభ్యులుగా మార్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బూర్గుల గ్రామానికి చెందిన మాధవ చారి కూడా బిజెపి పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ సభలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మిద్దె గణేష్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, కొమురయ్య, లక్ష్మణ చారి తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కలకలం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లాలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ గదిలోకి విద్యార్థి పేరుతో గుర్తుతెలియనిదుండగుడు చొరబడిన ఘటన చోటుచేసుకుంది.లైబ్రరీ రికార్డ్ అసిస్టెంట్ ఉపేందర్ పై దాడి చేసి మెడలోని రెండు తులాల గోల్డ్ చైన్ ను దుండగుడు ఎత్తుకెళ్లాడు.అంగవైకల్యుడైన ఉపేందర్ ప్రతిఘటించడంతోదాడి చేసి దుండగుడు పరారయ్యాడు.ఘటనపైపోలీసులకు కళాశాల యాజమాన్యం ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఎయిర్పోర్ట్ కాలనీలో ధ్వంసమైన ప్రదేశంలోనే నవగ్రహ విగ్రహాల పునఃప్రతిష్ఠ

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో హనుమాన్ దేవాలయంలో ధ్వంసం చేయబడ్డ నవగ్రహ విగ్రహాల ఘటన భక్తుల్లో ఆందోళన కలిగించింది. ఈ ఘటనపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా, కాలనీవాసులు దేవాలయ భద్రతను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో హనుమాన్ దేవాలయ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించి, ధ్వంసమైన విగ్రహాల స్థానంలోనే నవగ్రహ విగ్రహాలను పునఃప్రతిష్ఠ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ చర్యతో సమస్యకు ముగింపు లభిస్తుందని, భక్తుల మనోభావాలకు గౌరవం చేకూరుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సమావేశంలో కాలనీ ప్రెసిడెంట్ వై. సురేష్ గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల బిక్షపతి, గోపాల్ యాదవ్, అనిల్ గౌడ్, బబ్బురు దర్శన్ గౌడ్, బూడిది రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# సిపిఎం మండల కార్యదర్శిగా సాదం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక




మన సాక్షి గొంతుక ప్రతినిధి/చిల్పూర్:మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన సాదం రమేష్ సిపిఎం మండల కార్యదర్శి గా మండల కేంద్రంలో జరిగిన సిపిఎం 3వ మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సాదం రమేష్ విద్యార్థి దశ నుండే విద్యార్థి ఉద్యమాలకు ఆకర్షితుడై స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామ హైస్కూల్ లో 1991 సంవత్సర%శీ%లో 9 వ తరగతి చదువుతున్న క్రమంలో %బాఖీ×% లో చేరి హైస్కూల్ విద్యార్థుల సమస్యల కోసం జరిగిన విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పనిచేశారు.1993-94 తాటికొండ లో పదవతరగతి వరకు చదివి అనంతరం ఘనపూర్ కాలేజీలో ఎస్.ఎఫ్.ఐ లో పనిచేశాడు.1996 సంవత్సరంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య కృష్ణాజిగూడెం గ్రామ కార్యదర్శిగా ఎన్నికై గ్రామంలో ఆ సంస్థ ని బలోపేతం చేయడం జరిగింది.1998 సంవత్సరంలో సీపీఎం పార్టీలో చేరి గ్రామ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై,2006 సంవత్సరం వరకు కొనసాగడం జరిగింది.2003 సంవత్సరం తాటికొండలో పార్టీ మండలమహాసభలు జరుగగా మండల కమీటి సభ్యునిగా ఎన్నికైనాడు.గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) ఘనపూర్ స్టేషన్ మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఘనపూర్ డివిజన్ కార్యదర్శిగా,ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయకార్యదర్శిగా కొనసాగుతు ఘనపూర్ నియోజకవర్గంలో గొల్లకురుమల సమస్యలపైన నిత్యం ఏదో ఒక్క సమస్యపై పోరాటం చేస్తూ గొర్రెల మేకలు పెంపకందారులను ఎంతగానో చైతన్యం చేయుటకు కృషి చేస్తూనే తెలంగాణ రాష్ట్రము కొత్తగా జిల్లాలను ఏర్పాట్లు చేసిన క్రమంలో జనగామ జిల్లాకు గొర్రెల మేకల పెంపకందారుల సంఘ కార్యదర్శిగా,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి ఇప్పటికి కొనసాగుతూనే ఉన్నాడు.జిల్లాలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టి వారికి అండగా నిలిచాడు.2021 సంవత్సరంలో చిల్పూర్ మండల సిపిఎం పార్టీ కార్యదర్శిగా ఎన్నికైనాడు.మండలంలో గత మూడు సంవత్సరాలుగా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై రైతుల సమస్యలపై ధరిణి,అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించారు.చిల్పూర్ మండల కేంద్రంలో జరిగిన సిపిఎం 3 వ మహాసభలో ఏడుగురితో పార్టీ మండల కమిటీని ఎన్నుకోగా పార్టీ మండల కార్యదర్శిగా రెండోసారి సాదం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.మండల కమిటీ సభ్యులుగా పోలు సంపత్,సాదం శ్రీనివాస్,కన్నెబోయిన రవి,ఆవుల ప్రభాకర్,అపరాధపు రాజు,బర్మ రవి ఎన్నికైనారు.ఈ మహాసభలకు సహకరించిన పార్టీ జిల్లా కమీటికి,పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో ని అన్ని గ్రామాలలో తండాలలో పార్టీని నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని రమేష్ తెలిపారు.

# రంగారెడ్డి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



మన సాక్షి గొంతుక /రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేపటి నుండి ప్రారంభమవుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబంలోని వివరాలను సక్రమంగా సేకరించాలని, అందుకు ప్రజలు తమ ఇంటికి వచ్చిన ఎన్యూమినేటర్లకు పూర్తి వివరాలు ఇవ్వాలని సూచించారుకలెక్టర్ నారాయణ రెడ్డి, ఈ సర్వే రాజకీయాలకు అతీతంగా జరుగుతుందని, గ్రామస్థాయిలోని వార్డు నుండి బ్లాక్ స్థాయి వరకు ప్రతిఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్యా వంటి అన్ని వివరాలు సేకరించడం జరుగుతుందని, ఆ సమాచారం ప్రభుత్వ పథకాల అమలులో ఉపయోగపడుతుందని అన్నారు.సర్వే నిర్వహణ కొరకు 5,344 మంది ఎన్యూమినేటర్లను నియమించి, ప్రతి 10 మంది ఎన్యూమినేటర్లకు ఒక సూపర్వైజర్‌ను ఏర్పాటు చేశారు. జిల్లాలో దాదాపు 6 లక్షల 57 వేల కుటుంబాలు ఈ సర్వేలో భాగమవుతాయి. సర్వే పూర్తైన అనంతరం ఇంటికి స్టిక్కర్‌ను అతికించడం జరుగుతుంది.కుటుంబ సభ్యులు ఈ సర్వేలో తగిన సమాచారాన్ని సక్రమంగా ఇవ్వడం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి పొందగలుగుతారని, ఎటువంటి అపోహలు లేకుండా ఈ సర్వేకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఛీఫ్ ప్లానింగ్ అధికారి సౌమ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం, ఇతర మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలో మల్యాల జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థి



మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి కరీంనగర్ జిల్లాలలో స్పోర్ట్స్ పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల కు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న ఎం.డి శబనం 3000 మీటర్ల నడక పోటీలో పాల్గొని వెండి బహుమతి సాధించి ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొననుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం.ఈ. ఓ జయ సింహారావు, ప్రధానోపాధ్యాయులు నీరజ,ఉపాధ్యాయ బృందం బాలికను అభినందించారని పి. డి ఆంజనేయులు తెలిపారు.

# చింతిర్యాల కాలనీ లో పశువైద్య శిభిరం

మన సాక్షి గొంతుక /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా పశు పశుగణాభివృద్ధి సంస్థవారి ఆధ్వర్యం లో గోపాలమిత్ర గర్భకోశ వ్యాధి చికిత్స శిభిరం అశ్వాపురం పశువైద్యాశాల పరిధిలో గల చింతిర్యాల కాలనీ గ్రామం నందు అశ్వాపురం పశు వైద్యులు %ణతీ. ూ౧%. రూబీనా ఫారహీన వారి పరివేక్షణలో మంగళ వారం పశు వైద్య శిభిరం ఏర్పాటు చేశారు.ఈ శిభిరనికి రైతులు 32 గేదెలు, 15 దూడలను తీసుకురావడం జరిగింది గేదెలను పశు వైద్యులు పరీక్ష చేసి అవసరమైన మందులు అందించారు, దూడలకు నట్టల నీవారణ మందులు తాగించారు ఈ కార్యక్రమం లో జిల్లా గోపాలమిత్ర సూపర్వైజర్ బి. లక్ష్మణ్ విజయశ్రీ గోపాలమిత్రులు నాగరాజు, జి. మహేష్, రాజబాబు, మాజి ఉపసర్పంచు వెన్న అశోక్ గారు, మరియు గ్రామ రైతులు పాల్గొనటం జరిగింది.



